499) సాళంగనాట/రీతిగౌళ

ప॥ ఇచ్చినవాడు హరి పుచ్చుకొన్నవాడ నేను। చెచ్చెర దగవు లింక జెప్పగదరో॥

చ॥ నిలిచినది జగము నిండినది భోగము। కలిగె జీవుల కొక్క కాణాచి।
వలయశాసనాలు వడి నాల్గువేదములు। చలపట్టి జాణలు చదువుకోరో॥

చ॥ పారినవి మనసులు పట్టినది జననము। పోరు దీరె గర్మములపొలమేర।
కోరికలె సాక్షులు గుట్టలు త్రిగుణములు। వూరు బేరు దెలుసుక వొడబడరో॥

చ॥ దక్కినది ధర్మము తప్పనిది భాగ్యము। లెక్కించ నుదుటివ్రాలె లిఖితములు।
యిక్కువ శ్రీవేంకటేశు డిన్నిటికి మూలము। చిక్కులు వాపె నితని సేవించరో॥